# బాబా 100వ జయంతోత్సవాలకు రావాలని కెనడా మాజీ మంత్రికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆహ్వానం



**అనంతపురం మార్చి 04 నవభూమి** కెనడా సాంస్కృతిక భౌగోళికా మహిళా సాధికారత మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడ లో అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం అసెంబ్లీ హాల్ కు విచ్చేసిన కెనడా సాంస్కృతిక మహిళా సాధికారత మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను ప్రత్యేకంగా కలిశారు. సందర్భంగా పుట్టపర్తి కెనడా మాజీ మంత్రిని పుట్టపర్తి సాయిబాబా దర్శనార్థం రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు .2025 నవంబర్ లో జరిగే శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ శత జయంతోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ప్రపంచవ్యాప్తంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మానవాళికి అందిస్తున్నవైద్యం ,విద్య ,త్రాగునీటి వంటి సేవలను ఎమ్మెల్యే కెనడా మాజీ మంత్రికి వెల్లడించారు. పుట్టపర్తి ప్రాంతానికి తప్పకుండా విచ్చేస్తానని సత్యసాయిబాబా గారు అంటే తనకు ఎంతో ఇష్టమని కెనడా మాజీమంత్రి ఎమ్మెల్యేతో పేర్కొన్నారు.

## దెందులూరులో ప్రజా సహాయ కేంద్రం వద్ద ఉచిత మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**దెందులూరు–నవభూమి:** దెందులూరు మండలంలోని పలు గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఎంపీడీవో .తాసిల్దార్. పోలీస్ స్టేషన్ మండల విద్యాశాఖ కార్యాలయం బాలసదనం సమీపంలో ప్రజా సహాయ కేంద్రం వద్ద సురక్షితమైన మినరల్ వాటర్ అయినా ఉచిత తాగునీరు. మజ్జిగను అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని దెందులూరు గ్రామ ప్రముఖులు వీరమాచనేని కళ్యాణమండపం యజమాని వీరమాచినేని శివాజీ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు త్రాగునీరు మజ్జిగను అందిస్తున్నామని ఆయన అన్నారు. సోమవారం నుండి మజ్జిగ తాగునీరు చలివేంద్రాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమలత . ఉపాధి హామీ పథకం టి ఏ ఫాతిమా. పలువురు పంచాయతీ రెవెన్యూ అధికారులతో కలిసి ప్రారంభించిన శివాజీ . పలువురు ప్రముఖులు

## ఘనంగా అంగన్వాడి టీచర్ల యూనియన్ నాయకురాలు కొత్తపల్లి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో కొత్తపల్లి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**దెందులూరు–నవభూమి:** ప్రభుత్వ లక్ష్యాలు అనుగుణంగా అంగన్వాడి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు చేదోడు వాదోడుగా మంచి పౌష్టికాహారం చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందిస్తూ అంగన్వాడి టీచర్లు ప్రణాళిక సమన్వయంతో ముందుకు దూసుకు వెళ్తున్నారు. దెందులూరు అంగనవాడి టీచర్ల యూనియన్ నాయకురాలు కొత్తపల్లి ఎమేల్య 60వ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి టీచర్లు. సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో తన 60వ పుట్టినరోజు వేడుకలను అంగన్వాడీ టీచర్లు సహాయకులు కేక్ కట్ చేసి కొత్తపల్లి ఎమేల్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

### ఐఎఫ్టియు భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏలూరు అధ్యక్షులు కాకర్ల

**దెందులూరు.మార్చి 4** ప్రభుత్వం వాడుకున్న నిర్మాణ కార్మికుల నిధులన్నీ వెంటనే బోర్డుకు జమ చేయాలని నిర్మాణ రంగ కార్మికులను నిలిపివేసిన అన్ని సంక్షేమ పథకాలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏలూరు భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణా కార్మికుల సంఘం ఐఎఫ్టియు అధ్యక్షులు కాకర్ల శ్రీను అన్నారు. మంగళవారం ఏలూరులోని అశోక్ నగర్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు ఏలూరు పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం నాయకులతో కలిసి శాంతియుతంగా కాకర్ల శ్రీను నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భావ నిర్మాణ కార్మికులు సంఘం సభ్యులు మరియు కార్మికులు ఉన్నారు





## చింతమనేని రాధమ్మ ఆధ్వర్యంలో

# రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

- మేదినరావుపాలెంలో దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని ఆధ్వర్యంలో రమేష్ బాబు జన్మదిన వేడుకలు
- లూబి, సాబార్ మోటర్ డీలర్ బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమేష్ బాబు జన్మదిన వేడుకలు





**దెందులూరు–నవభూమి:** తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు. మేదిన రావు పాలెం గ్రామ ప్రముఖులు బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. లూబీ మరియు సాబార్ మోటార్ డీలర్ సుజాత ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత బాదంపూడి రమేష్ బాబు జన్మదిన వేడుకలు దెందులూరు మండలం మేదిన రావు పాలెం లోని ఆయన నివాసంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సతిమణి చింతమనేని రాధమ్మ టిడిపి నాయకులు కార్యకర్తలు బాదంపూడి రమేష్ బాబు అభిమానుల ఆధ్వర్యంలోనూ మోటార్ల మెకానిక్ లు అసోసియేషన్ నాయకులు ఆధ్వర్యంలో బాదంపూడి రమేష్ బాబు జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా కనుల పండుగగా రమేష్ బాబు అభిమానులు ఆటోమొబైల్స్ యజమానులు మెకానికులు రైతులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రమేష్ బాబు బంధువులు కుటుంబ సభ్యులు అభిమానులు బాదంపూడి రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పలు హిందూ దేవాలయాలు చర్చిల్లో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేయించారు.అనంతరం వృద్ధులకు దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో దుస్తులు దుప్పట్లను పంపిణీ చేశారు అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా దెందులూరు మండల నియోజకవర్గ టిడిపి జనసేన భాజపా పలు రాజకీయ పార్టీలకు చెందిన వారు బాదంపూడి రమేష్ బాబు కు బొకే పూలదండను అందించి రమేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు గారపాటి రంగయ్య. భీష్మ మురళి మురళీకృష్ణ. గారపాటి గోపి తోపాటు పలువురు టిడిపి నాయకులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాల్లో అంతర్జాతీయ

# మహిళా దినోత్సవ వేడుకలు

- దెందులూరు కొవ్వలి సోమవారపు పాడు సెక్టార్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం











**దెందులూరు–నవభూమి:** మహిళలు. బాలికలు వారి యొక్క హక్కులు. సమానత్వం సాధికరత కలిగి మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవాలని ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంచి పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ వారి యొక్క అభివృద్ధి సంక్షేమానికి నైపుణ్యతను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని దెందులూరు అంగన్వాడీ సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ. కొవ్వలి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి. సోమవరపు పాడు సెక్టర్ సూపర్వైజర్ పద్మభూషణం అన్నారు. మంగళవారం దెందులూరు అంగన్వాడి సెంటర్ లో సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ యొక్క గొప్పతనం వారి ఎదుగుదలకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం పై స్వయంగా అంగన్వాడీ టీచర్లు చేసిన పలు రకాల పిండి వంటలు పౌష్టికాహారాలను ప్రదర్శించారు అనంతరం అంగన్వాడీ చిన్నారులు వారి తల్లిదండ్రులు గర్భిణీలు బాలింతలకు అంగనవాడి కేంద్రాల్లో అందిస్తున్న సేవలు పౌష్టికాహారం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి రంగమ్మ. సుజాత . అంగన్వాడీ టీచర్లు ఎత్తున పాల్గొన్నారు

## భారీ మెజార్టీతో గెలిచిన తెలుగుదేశం కూటమి అభ్యర్థి

# పేరాబత్తుల రాజశేఖరం

- పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించిన పేరాబత్తుల రాజశేఖరం



**దెందులూరు–నవభూమి:** తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థిగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిచిన పేరాబత్తుల రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు మద్దతు పలికిన పట్టభద్రులందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు.కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 77,421 ఓట్లతో (62.59 %) ప్రధమ ప్రాధాన్యతా ఓట్లతో బారీ విజయం సాధించడం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వ విజయమని ఉమాదేవి అన్నారు ఏలూరు జిల్లా ఏలూరు సర్ సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో పూర్తయిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ. మొత్తం 8 రౌండ్ ల లెక్కింపు పూర్తి. అయ్యే సమయానికి పోలయిన మొత్తం 2,18,997 ఓట్లలో చెల్లిన ఒట్లు 1,99,208,చెల్లని ఓట్లు 19,789 1,24,702 ఓట్లతో పేరాబత్తుల రాజశేఖరం సాధించగా(62.59 %), 47,221 ఓట్లు దిడ్ల వీర రాఘవులు సాధించారు(22.4 %లిఇద్దరికి వోట్ల వ్యత్యాసం 77,421 ఎన్నికల అధికారి అయిన పేరాబత్తుల రాజశేఖర్ కు ఏలూరు జిల్లా కలెక్టరు చేతుల మీదుగా గెలుపు పత్రం అందుకున్న కూటమి ఎమ్మెల్సీగా పేరా బత్తుల రాజశేఖరం కు గెలుపుకు సహకరించిన నా దెందులూరు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన భాజపా నాయకులకు ముఖ్యంగా మా కొల్లేటి ఓటర్ లకు (పట్టభద్రుల) కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలుపుతున్నానని ముంగర ఉమాదేవి అన్నారు. కూటమి అభ్యర్థి గెలుపు కోసం మమ్మల్ని అందరినీ సమన్వయం చేసుకొని గెలుపుకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారికి ఏలూరు ఎంపీ పూట్ట మహేష్ కుమార్ యాదవ్ కు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులకు మా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు

## కొమురేపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**దెందులూరు మార్చి 4** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా ఐసిడిఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల, దెందులూరు మండలం , పోతునూరూ సెక్టార్ పరిదిలో గల కొమిరేపల్లి అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపర్వైజర్ కె శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త ఝాన్సీ, సహాయకులు: భాగ్యలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో పోషకాహారం మరియు చిరుధాన్యాల ప్రాముఖ్యతను గూర్చి తల్లులకు సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి అవగాహన కలిగించారు

## పదోన్నతుల ఉత్తర్వులను అందజేసిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ




**అనంతపురం మార్చి 04 నవభూమి** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని, చైర్ పర్సన్ చాంబర్ ,లో జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న ముగ్గురు సీనియర్ అసిస్టెంట్ లకు పరిపాలనాధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ, కె.నర్సింగ రావు - యం.పి.పి సోమందపల్లి, జి.శ్రీనివాస రెడ్డి -యం.పి.పి నల్లమాడ ,టి.ఫణి శేకర్ రెడ్డి రెడ్డి - యం.పి.పి అగలి కి నియమిస్తూ పదోన్నతుల ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా ప్రజా పరిషత్ కు మంచి పేరు తీసుకువచ్చేలా మరింత భాద్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామచంద్రా రెడ్డి ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య , ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపేట ఎక్సైజ్ అధికారుల అత్యుత్సాహం

### ఇద్దరు వ్యక్తులను లోపలుంచి బ్రాందీ షాపుకు సీల్


**కొత్తపేట, మార్చి3 ( నవభూమి ):** కొత్తపేట ఎక్సైజ్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. బ్రాందీ షాపులో ఇద్దరు వ్యక్తులుండగానే బయట డోర్ కు తాళం వేసి మూడు గంటల పాటు వారికి చుక్కలు చూపించారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు...గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లో బ్రాందీ షాపులను ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుండి మూసి వేసారు. అయితే మంగళవారం కొత్తపేట మండలం పలివెల గ్రామంలోని మద్యం షాపు నిర్వాహకులు ప్రభుత్వ అధికారులు వేసిన సీల్ ను పగులగొట్టి షాపు ఓపెన్ చేసి, అక్రమంగా మద్యం అమ్మకాలు ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తపేట ఎక్సైజ్ అధికారులు ఆ బ్రాందీ షాపు వద్దకు చేరుకుని ఇద్దరు వ్యక్తులు షాపు లోపలుండగానే బయట డోర్ కు తాళం వేసి సీల్ వేసి వెళ్ళిపోయారు. ఆ ఇద్దరు వ్యక్తులు సుమారు మూడు గంటలకు పైగా షాపులో ఉండిపోయారు. ఎక్సైజ్ అధికారులు తిరిగి వచ్చి మరోసారి సీల్ ఓపెన్ చేసి ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల కోడ్ ను అతిక్రమించి, ప్రభుత్వాధికారులు వేసిన సీల్ ను పగులగొట్టి మద్యం విక్రయిస్తున్న షాపు నిర్వాహకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళకుండా స్థానిక అధికారులు మేనేజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.





# నిర్మల కుమారికి 'అనంత' అభినందనలు

**అనంతపురం, మార్చి 04 నవభూమి** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని 'నారీ రత్న' జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన నిర్మల కుమారికి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అభినందనలు తెలియజేశారు. సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్న శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన విజయవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు 'ఆమెకు వందనం' పేరుతో పురస్కారాలు అందించనున్నారు. అనంతపురం నగరానికి చెందిన ప్రిన్సిపల్ నల్లి నిర్మల కుమారిని ఉమెన్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు%-%2025 ('నారీ రత్న')కు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో తన కుమారుడితో కలిసి అనంత వెంకటరామిరెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెరుగైన సమాజం కోసం యువతను ఎప్పటికప్పుడు జాగృతం చేస్తూ వారిలో ప్రేరణ కల్పిస్తున్నందుకు నిర్మల కుమారిని అనంత వెంకటరామిరెడ్డి అభినందించారు. భవిష్యత్‌లోనూ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. యువతకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉండేలా చూడాలని సూచించారు.



## క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం వల్ల జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



**దెందులూరు-నవభూమి:** వ్యక్తిగత పరిశుభ్రత క్రమశిక్షణ సత్ప్రవర్తనతో ఇకనుంచైనా చెడు వ్యసనాలను వదిలి మంచి జీవితానికి ప్రాధాన్యతిస్తూ ముందుకు వెళ్లాలని జైలు యోగ శిక్షణ కోఆర్డినేటర్ కొత్తపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం ఏలూరులోని ఏలూరు సబ్ జైల్లో ఎయిడ్స్ నియంత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలో కొత్తపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పై అవగాహన కలిగి ఆరోగ్యంగా జీవించాలని జైలు కోఆర్డినేటర్ కొత్తపల్లి వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ఏలూరు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ %×ూాుఎ (×చీజు+=ాుజుణ ాు×, ు×ు, ుదీ, ాుచీణ ుజ్రూాు×ు×ూ%) ఇశ్చిత్ అనే కార్యక్రమము లో బాగంగా ఏలూరు జిల్లా జైల్ లో ఉన్న ప్రిజనర్స్ అందరికీ హెచ్ఐవి/ఎయిడ్స్ టి.బి మరియు సుఖవ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు .అనంతరం ఉచితంగా హెచ్ఐవి, టీబీ, సిఫిలిస్, హెపిటైటిస్-బి, హెపిటైటిస్-సి పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమములో బాగంగా పిసి కొత్తపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ తమ జీవితంలోనికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ముందుగా జిల్లా జైల్ సూపర్డెంట్, డిఎస్ జె ఓ సి హెచ్ ఆర్ వి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన వైద్య బృందం ఖైదీలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా జైల్ సూపరింటెండెంట్ సిహెచ్ ఆర్ వి స్వామి, జైలర్ కే శ్రీనివాసరావు, డిప్యూటీ జైలర్ కిషోర్, జైళ్ళ కో- ఆర్డినేటర్ కె వినోద్ కుమార్, మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ కేఆర్ సురేష్ బాబు, ఎల్టి హనుమంత్ ఐసిటిసి సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు



**కోసిగి,మార్చి04(నవభూమి)** మండల కేంద్రమైన కోసిగి ఎంపిడిఓ కార్యాలయంలోగత రెండురోజులుగా జరిగిన బీసీ కార్పోరేషన్ ఇంటర్వ్యూ లు ముగిశాయి. మంగళవారం నాడు జరిగిన బీసీ కార్పొరేషన్ రాయితీ రుణాలకు సంబంధించి కోసిగి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మరియు మండల పరిధిలోని కందుకూరు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు తరలివచ్చారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసు నాయక్, కందుకూరు కెనరా బ్యాంక్ మేనేజర్ కంబగిరి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఇందులో దరఖాస్తుదారుడు దరఖాస్తు చేసుకున్న యూనిట్ పై ఇంటర్వ్యూ జరపడం జరిగింది.అలాగే వారికున్న ప్రామాణికం ఆధారంగాను,వారి అర్హతను బట్టి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు వారు తెలిపారు. కోసిగి మండల పరిధిలోని అన్ని గ్రామములనుండి మూడు బ్యాంకులకు కలిపి మొత్తం 526 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కోసిగి మండలానికి 50 యూనిట్లకు సంబంధించి రాయితీ ఋణాలు 94.50 లక్షలరూపాయలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.

## చంపావతిలో చెత్తను తొలగించండి

**మెంటాడ-నవభూమి :** చంపావతినదిలో చెత్త తొలగించాలని మెంటాడ గ్రామస్థులు కోరారు. ఈమేరకు సోమవారం సర్పంచ్ రాంబాబుతో కలిసి ఆందోళనకు దిగారు. అనంతరం సెక్రటరీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంపావతి నదికి ఆనుకొని ఉన్న పిట్టాడ, ఆంద్ర, జగన్నాథపురం, ఆగూరు, మెంటాడల్లో సేకరించిన చెత్తను అధికారులు చంపావతి నదిలోకి తరలిస్తుండడంతో తాగునీరు కలుషితమవుతోందని తెలి పారు.మెంటాడలో సేకరించిన చెత్తను గ్రామసమీపంలోని చాకలవీధి వద్ద నది ఒడ్డున వేస్తున్నారని చెప్పారు. మూగజీవాలు కళేబరాలు,వ్యర్థాలు అక్కడే వేస్తు న్నట్లు తెలిపారు. చెత్తకు నిప్పుపెట్టడంతో పొగతో అవస్థలుపడుతున్నామని చెప్పారు.కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లిగేంశ్వరరావు, మాజీ సర్పంచ్ పాండ్రంకి సన్యాసిరావు, పి.సత్యనారాయణ, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### అంటువ్యాధులు ప్రబలకుండా

# ఆశ వర్కర్లు చర్యలు తీసుకోవాలి





**దెందులూరు మార్చి 4** అంటువ్యాధులు అరికట్టులో ఆరోగ్య ఆశా కార్యకర్తల భాగస్వామ్యం చాలా కీలకమని అనేక జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సేవలు అభినందనీయమని ఏలూరు జిల్లా మలేరియా అధికారి పిఎస్ ప్రసాద్ సూచించారు . మంగళవారం స్థానిక దెందులూరు మండలం గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రాలైన గజ్జల వారి చెరువు, కొత్తపేట ఆశా డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్ని కాలాలలో జ్వరాల ఉంటాయని ముఖ్యంగా డెంగ్యూ జ్వరాల ప్రబలడానికి ఎక్కువ రోజులు మంచినీటి నిలువ ప్రాంతాలు క్లీన్ చేసుకోకపోవడం వలన డెంగ్యూ దోమ మంచినీటి నిల్వ ప్రాంతాల లలో గుడ్లు పెడుతుంది కాబట్టి ఇంటి బయట ఇంటి లోపల ఉన్న నీటి నిల్వ ప్రాంతాలైన డ్రమ్ములు తొట్టెలు పూల కుండీలు రుబ్బురోలు ఎయిర్ కూలర్స్ పల్లపు నీటి నిల్వ ప్రాంతాల వారానికి ఒకసారి ఫ్రైడే ఆచరించాలని ముఖ్యంగా దోమల నిర్మూలించాలంటే దోమ లార్వాలను ఎలిమినేషన్ చేయవలసిన ఆవశ్యాకత ఉందని ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు మాట్లాడుతూ ప్రజలు వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలని అశ్రద్ధ వహిస్తే వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని , వేసవిలో అధిక వేడి వలన శరీరంలో ఉన్న నీరు చెమట రూపంలో బయటకు పోవడం వలన డిహైడ్రేషన్ కు గురయ్యే అవకాశంఉందని, వడదెబ్బ వలన జ్వరం, వాంతులు,స్పృహ తప్పి పడిపోవడం,కళ్ళు తిరగడం, కొన్నిసార్లు ప్రాణాలు పోయే అవకాశం ఉందని కాబట్టి ప్రజలు అధిక వేడిలో పనిచేయరాదని, ఎక్కువ ద్రవపదార్థాలైన మజ్జిగ,కొబ్బరిబొండాలు, గ్లూకోజ్ వాటర్, మంచినీరుఎక్కువగా, వాటర్,తీసుకోవాలని లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తలకి టోపి, తలాపాగా,గొడుగు, కళ్లద్దాలుధరించాలని వడదెబ్బకు కు గురైన వ్యక్తిని ప్రథమ చికిత్స చేసి ఆసుపత్రికి తరలించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రోజా, శశాంక్,బాలకృష్ణ ఎంపి హెచ్ ఓ కేత సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు హెల్త్ సూపర్వైజర్స్ మార్తమ్మ, హైమావతి ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

### వీసీలు రాజీనామాలు చేస్తే.. ప్రభుత్వం విచారణకు

# ఎందుకు ఆదేశించలేదు,చెప్పండి

- శాసనమండలిలో గళంవిప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
- వీసిల రాజీనామాలపై విచారణకు పట్టుబట్టిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
- ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చూపించిన ఆధారాలను చూసి వెనుకడుగు వేసిన మంత్రి లోకేష్



**నెల్లూరు,మర్చి 4,(నవభూమి)::**జూన్ 26వ తేది నుంచి జూన్ 30 తేదీ వరకు కేవలం నాలుగు రోజుల వ్యవధిలో 17 మంది వైస్ ఛాన్స్ లర్లు రాజీనామాలు చేస్తే.. ప్రభుత్వం విచారణకు ఎందుకు ఆదేశించాలేదో.. చెప్పాలని ఏపీ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గళంవిప్పి ప్రశ్నించారు. 17 మంది విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్ లర్ల బలవంతపు రాజీనామాలపై గౌరవ మండలి స్పీకర్ ద్వారా మంత్రి లోకేష్ కు ఆధారాలు అందజేసి మాట్లాడారు.గవర్నర్ ఆమోదంతో మాత్రమే యూనివర్సిటీల్లో వైస్ ఛాన్స్ లర్లను నియమించడం, తొలగించడం జరుగుతుందన్నారు.వైస్ చాన్స్ లర్లను రాజీనామాలు చేయమని,చెప్పడానికి ఏ సంబంధం లేని,స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యార్ ఎడ్యుకేషన్ కు,ప్రభుత్వానికి ఏమీ హక్కు ఉందని ప్రశ్నించారు.ఇది ముమ్మాటికి తెలుగుదేశం పార్టీ రాజకీయ కుట్రెనాన్నారు.ఈ విషయాలన్నిటినీ ప్రశ్నిస్తుంటే.. మంత్రి లోకేష్ 2019లో వైసిపి ప్రభుత్వంలో వీసిల రాజీనామాల విషయాన్ని ప్రస్తావించడం హాస్యాస్పదమన్నారు.అది టీడీపీ చేసిన తప్పిదాల కారణంగా కోర్టు నిర్ణయం ప్రకారం జరిగిన అంశమే తప్ప రాజకీయ అంశం కాదు అని,దానికి సంబందించిన కోర్టు ఉత్తర్వులను చైర్మన్ కి అందచేశారు.2019 నుంచి యూజీసీ నిబంధనల ప్రకారం తమ ప్రభుత్వం యుజిసి సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసిన నిబంధనలు ప్రకారమే వైస్ ఛాన్సర్లను నియమించడం జరిగిందన్నారు.17 మంది విసిల రాజీనామాలపై శాసన మండలికి తాము సమర్పించిన ఆధారాలను పరిగణలోకి తీసుకొని,విచారణ జరిపించాలని,మంత్రి లోకేష్ ను చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చూపించిన ఆధారాలను చూసి మంత్రి లోకేష్ వెనకడుగు వేశారు.


### అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# నిర్వహణ కోసం ఏర్పాట్లు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మార్చి 04.నవభూమి** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, సీఎం కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ పెట్టాలన్నారు. ఇందుకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమం కోసం హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డిసిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇన్విటేషన్ కార్డు తయారు చేయాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా 2కే మారథాన్ నిర్వహించాలని, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మహిళలకు హెల్త్ చెకప్ చేయాలని, మెడికల్ క్యాంపులు పెట్టాలని, న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, వివిధ రంగాల్లో విజయవంతమైన మహిళలను సన్మానించాలన్నారు. మహిళా అధికారులు కూడా హాజరుకావాలని, ఈ కార్యక్రమం కోసం మినిట్ టు మినిట్ తయారు చేయాలన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక డిసిసి సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇవ్వాలని, పీఎంఈజిపి, ఎంఎస్ఎంఈ రుణాలు, పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్స్ మంజూరు చేయాలని, ప్రతి పథకం కింద ఆయా బ్యాంకుల పరిధిలో మహిళలకు రుణాలు ఇవ్వాలని, ప్రతి బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేయాలని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మంజూరైన రుణాలను మహిళా లబ్ధిదారులకు అందించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, ఎల్డిఎం నర్సింహారావు,



డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఏడిసిసి బ్యాంక్ సీఈవో సురేఖ రాణి, ఓఎన్డిసి నోడల్ అధికారి ఇషాంత్,కలెక్టరేట్ ఏఓఅలెగ్జాండర్, బ్యాంకర్లు,ఐసిడిఎస్,శాఖలఅధికారులు పాల్గొన్నారు.

## కోసిగిలో 5 మంది ఇంటర్ విద్యార్థులు డీబార్



**కోసిగి మార్చి 4( నవభూమి )** మండల కేంద్రమైన కోసిగిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న నలుగురు విద్యార్థులతో పాటు కోసిగి నారాయణడిగ్రీ కాలేజీలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న మరో విద్యార్థి మంగళవారం నాడు ఢీబార్ అయ్యారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడుతుండగా ఫ్లయింగ్ స్కాడ్ బృందం మురళి మోహన్ ఆధ్వర్యంలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడుతున్న విద్యార్థులను గుర్తించి డీబార్ చేసినట్లు తెలిసింది. డీబార్ అయిన విద్యార్థులు నలుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన పూర్వపు విద్యార్థులు కాగా ,ఒకరు నారాయణ డిగ్రీ కాలేజి కి చెందిన పూర్వపు విద్యార్థిగా తెలిసింది. వీరు అంతా ఇంగ్లీష్ సబ్జెట్ సప్లిమెంటరీ పరీక్ష రాస్తూ మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినట్లు తెలిసింది. డీబార్ అయిన విద్యార్థులు తదుపరి పరీక్షలు రాసే అవకాశం కూడా కోల్పోయినట్లు అధికారులు తెలిపారు.అక్షరాస్యత లో ఎంతో వెనుక బడిన మండలమైన కోసిగి మండలంలో ఒకే రోజు 5 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ పాల్పడుతూ పట్టుబడి డీబార్ కావడం అనే విషయం చర్చనీయాంశంగా మారింది.

## బడ్జెట్ కేటాయింపులో కర్నూలుకు అన్యాయం



**ఎమ్మిగనూరు - నవభూమి ::** బడ్జెట్ కేటాయింపు లో కర్నూలుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసన్న ఆరోపించారు. సోమవారం పట్టణంలోని ఐఎఫ్టీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డారు. కేంద్ర బడ్జెట్‌లో కేంద్రం రాష్ట్రానికి మొండిచేయి చూపింద న్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. పశ్చిమ ప్రాంతంలో ఉన్న వేదవతి, గుండ్రే వుల ప్రాజెక్టుల నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలు వలసలకు పోతున్న నివారించలేకపో యా రన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని అన్నారు. సమావేశంలో ఐఎఫ్టీయూ నాయకులు కే అనిఫ్, భారత రైతు కూలీ సంఘం నాయకులు ఏసేపు, జయన్న పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలి

**కర్నూలు - నవభూమి :** జిల్లాలో బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పి.రంజి త బాషా పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్స వాల్లో భాగంగా బాల్య వివాహాల నివారణకు వ్యతిరేకంగా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో బాల్య వివాహల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగా హన కల్పించాలని అధికారులను ఆదేశించారు.క్రిష్ణగిరి తహసీల్దారపై విచారణ జరపాలి: షెడ్యూల్ కులాలకు కేటాయించిన ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడిన అక్రమార్కులకు వెనుదన్నుగా వ్యవహరిస్తున్న క్రిష్ణగిరి తహసీల్దార్‌పై విచారణ జరిపిం చాలని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టీఎం రమేష్ మాదిగ సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిం చారు. క్రిష్ణగిరి మండలం అమకతాడు రెవెన్యూ పరిధిలోని మాదాపు రం గ్రామంలో ప్రభుత్వ అసైన్మెంట్ కమిటీ ద్వారా సర్వే నెం.759/ ఏ1/700/1 విస్తీర్ణం 43 ఎకరాల 23 సెంట్లు భూమి 13 మందికి షెడ్యూల్ కులాలకు కేటాయించిందన్నారు. ఆ భూములను ఉన్నత కులాల వారు రాజకీయ బలంతో అక్రమంగా రెవెన్యూ అధికారుల సహ కారంతో అడంగల్, 1బి నమోదు చేయించుకుని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో గోవిందు గిడ్డయ్య, శ్రీనివవాసులు, రామాంజనేయులు పాల్గొన్నారు.ప్రిన్సిపాల్, వార్డెనలపై చర్యలు తీసుకోవాలి: క్రిష్ణగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకుల రాజు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ రంజి త బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రోజువారిగా అందించాల్సిన మెనూను ఏ మాత్రం అమలు చేయడం లేదన్నారు. నాసిరకం సరుకులతో ఆహారం వండి చాలీచాలని విధంగా విద్యార్థులకు వడ్డిస్తున్నారన్నారు. సీట్ల పేరుతో తల్లిదండ్రుల దగ్గర వేలాది రూపాయలను ప్రిన్సిపాల్ వసూలు చేస్తున్నట్లు గతంలో ఆరోపణలు ఉన్నాయన్నారు.



# ప్రైవేటు ఏజెన్సీల భాగస్వామ్యంతో పార్కుల నిర్వహణ

**నెల్లూరు,మర్చి 4,(నవభూమి)::** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజా పార్కుల నిర్వహణలో ప్రముఖ వ్యాపార సంస్థలను ప్రైవేటు ఏజెన్సీలుగా భాగస్వామ్యులను చేస్తూ పార్కుల నిర్వహణ చర్యలలో మెరుగైన మార్పులు తేనున్నామని అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ తెలియజేశారు.నగరానికి చెందిన వివిధ ప్రముఖ వ్యాపార సంస్థలకు చెందిన ప్రతినిధులు,నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు,ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లతో సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ వారితో మాట్లాడుతూ ప్రైవేటు ఏజెన్సీల ఆధ్వర్యంలో ప్రతి పార్కులో నూతనంగా వాచ్ మెన్,గార్డెనర్ లను నియమించి పార్కుల నిర్వహణను మరింత ప్రణాళిక బద్ధంగా చేపట్టనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 64 పార్కులకు గాను 36ప్రజాపార్కుల నిర్వహణలో భాగస్వామ్యం చేసేందుకు ప్రైవేటు ఏజెన్సీలను సిద్ధం చేస్తున్నామని,మరికొద్ది రోజుల్లో ఇతర ఏజెన్సీల నుంచి కూడా అనుకూలమైన స్పందన ఆశిస్తున్నామని అదనపు కమిషనర్ తెలియజేశారు.ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్,ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈలు శ్రీనివాసరావు,శేషగిరిరావు,డి.ఈ సుధేష్ణ, లలిత జ్యువెలర్స్,చందన బ్రదర్స్,శుభమస్తు షాపింగ్ మాల్,యాక్ట్ సిటీ ఛానల్,జోయ్ అలుకాస్,సౌత్ ఇండియా షాపింగ్ మాల్,డి.ఆర్. ఉత్తమ్ హొటల్, తదితర వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పి.ఆర్.ఓ.
నెల్లూరు నగరపాలక సంస్థ.



## మూలపేట పోర్టు నిర్మాణం డొల్ల



**టెక్కలి, – నవభూమి :** సంతబొమ్మాళి మండలంలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణమంతా డొల్లని తేలింది. ఇప్పటివరకు ఈ పోర్టుకు రూ.1,155 కోట్లు మంజూరు చేయగా.. అన్నివిధాలా ఖర్చు చేసింది రూ.240 కోట్లేనని అసెంబ్లీ సాక్షిగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం బహిర్గతం చేశారు. మూలపేట పోర్టుకు 2023 ఏప్రిల్19న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రొటోకాల్ ఉల్లంఘించి మరీ శంకుస్థాపన చేశారు. 826 ఎకరాల్లో రూ.4,361.91కోట్లతో పోర్టు నిర్మాణం చేసి మొదటి ఫేజ్‌లో 23.5ఎంటీపీఏ ఎగుమతి, దిగుమతులకు, అలాగే నాలుగు బెర్త్‌లు, అందులో రెండు జనరల్ కార్గో, ఒక కోల్, ఒక మల్టీపర్పజ్‌కు రవాణాకు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి 2,455 మీటర్ల సౌత్‌బ్రేక్ గోడ, 580 మీటర్ల నార్త్‌బ్రేక్ గోడ నిర్మాణం చేపట్టాలని అప్పట్లో పనులు ప్రారంభించారు. డ్రెజ్జింగ్ పనులు కూడా ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. అలాగే పోర్టుకు సంబంధించి భూసేకరణ, ఉప్పు భూములు, రైల్వే భూముల సేకరణ, నిర్వాసితుల సమస్య ఏవీ పూర్తిస్థాయిలో పరిష్కారం చూపలేకపోయారు. సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీ ముఖ్య నాయకులు వైవీ సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ మాజీమంత్రి అమర్‌నాథ్, మాజీమంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పోర్టు ప్రాంతంలో పర్యటించారు. మూలపేట పోర్టు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది.. షిప్ వచ్చేస్తుందని హడావుడి చేసి ఓటర్లను నమ్మబలికే ప్రయత్నం చేశారు. పోర్టు నిర్మాణంలో వేలమంది స్థానికులకు ఉద్యోగాలు ఇస్తామని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ప్రకటించారు. కాగా.. నేడు అసెంబ్లీ వేదికగా.. అవన్నీ ఉత్తుత్తివేనని తేలిపోయింది. విశ్వసముద్ర ఇంజనీరింగ్ సంస్థ ద్వారా ఈ పనులు చకచకా చేయిస్తున్నామని మాటలు చెప్పారే తప్ప చేతల్లో లేవని నిరూపితమైంది. మొత్తంగా పోర్టు నిర్మాణ బాధ్యతల భారం కూటమి ప్రభుత్వంపై పడింది.

## భగళాముఖి అమ్మవారిని దర్శించుకున జిలా కలెక్టర్



**బాపట్ల – నవభూమి :** పిట్టలవానిపాలెం మండలం చందోలులోని శ్రీభగళాముఖి అమ్మవారి దేవస్థానంలోని భగళాముఖి అమ్మవారిని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం దర్శించుకున్నారు.ప్రాచుర్యం పొందిన దేవస్థానం కావడంతో కలెక్టర్ అక్కడికి చేరుకున్నారు.భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట ఆర్డీవో పి.గ్లోరియా,ఆర్అండ్‌బి డిఈ అరుణ కుమారి తదితరులు ఉన్నారు.

## పరిశా వెంకటేశ్‌కి ఘన నివాళులు



**బాపట్ల – నవభూమి :** దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ పరిశా వెంకటేశ్‌కి మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులుతో కలసి ఘనా నివాళులు అర్పించారు.యుద్ధ విన్యాసాలలో భాగంగా రాజస్థాన్‌లో జరిగిన ఫీల్డ్ ఫైరింగ్‌లో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన పిట్టలవానిపాలెం గౌడపాలెంకు చెందిన అమర సైనికుడు స్వర్గీయ పరిశా వెంకటేశ్ యొక్క పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయి,యుద్ధ వీరునిగా భారత సైన్యం చే గుర్తింపబడిన వీర సైనికుడు వెంకటేశ్ కుటుంబ సభ్యులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలన్నారు.మాజీ సైనిక సంక్షేమం తరుపున ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.స్వర్గీయ వెంకటేశ్ సోదరుడు ఆర్మీ జవాన్ పరిశా గోపీకృష్ణ,బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి,ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,సీనియర్ మాజీ సైనికులు సీహెచ్ వి.కృష్ణారావు,డి.వెంకటేశ్వర్లు,కర్రి సుబ్బారావు,రుక్మధరరావు,బొలగానీ శ్రీనివాసరావు,కుంచాల బసివి రెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.



డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద కచ్చితంగా

# ఉచితంగా వైద్యం అందించాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మార్చి 04 :, నవభూమి** డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఖచ్చితంగా ఉచితంగా వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా క్రమశిక్షణ కమిటీ (డిస్టిక్ డిసిప్లినరీ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఎంపానల్ అయిన ఆసుపత్రులలో డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద డబ్బులు వసూలు చేయరాదని, ఎక్కడైనా అలా చేస్తే అలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రులపై ఉందన్నారు. డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఫీజులు వసూలు చేస్తున్నారు, ఇతర కారణాలతో వచ్చిన గ్రీవెన్స్ కు సంబంధించి జిల్లా క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇచ్చి విచారణ చేయాలన్నారు. ఆర్టీజీఎస్, ఐవిఆర్ఎస్ నుంచి నేరుగా ప్రజలకు కాల్స్ వస్తున్నాయని, ఫోన్ ద్వారా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉన్నారా, సిబ్బంది ప్రవర్తన, వైద్య మిత్రులు, ఆసుపత్రి సిబ్బంది ఎవరైనా డబ్బులు అడిగారా, మందులు అక్కడే దొరికాయా, పారిశుభ్రత, తదితర అంశాలపై ప్రశ్నలు అడుగుతున్నారని, అందులో లేదు అనేది వస్తే తమకు ఫిర్యాదులు వస్తున్నాయని, సక్రమంగా సేవలు అందించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, రిటైర్డ్ సూపరింటెండెంట్ డా.లక్ష్మణ్ ప్రసాద్, ఆయా ఆస్పత్రుల హెడ్స్, తదితరులు పాల్గొన్నారు.

## నాల్గో రోజు వైభవంగా పెద్దింట్లమ్మ తల్లికి విశేష పూజలు

◆ అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు







**కైకలూరు (దెందులూరు) మార్చి 4** ప్రపంచ ప్రసిద్ధి చెందిన కొల్లేటికోట అమ్మలకే అమ్మగా చల్లని తల్లిగా కొల్లేటి ప్రజల ఆరాధ్య దైవంగా అమ్మలకే అమ్మగా పెద్దింటి అమ్మగా కొల్లేటికోటలో భక్తులకు దర్శనమిస్తున్న పెద్దింటమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి నాలుగవ రోజు కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రావడంతో ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. .పెద్దింట్లమ్మ తల్లి ఆలయ అర్చకులు పరమేశ్వర శర్మ పెద్దింట్లమ్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అష్టోత్తర నామ పూజలు నిర్వహించారు. భుజబలపట్నం గ్రామానికి చెందిన వేగ్నేస్న ప్రసాద్ రాజు. శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు. రుద్రరాజు పల్లంరాజు. విజయలక్ష్మి దంపతులు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్దింట్లమ్మ దేవస్థానం ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ దగ్గరుండి భక్తులకు చిన్నారులకు పాలు మజ్జిగ త్రాగునీరు అందే విధంగా భక్తులందరూ అమ్మవారు దర్శించుకునే విధంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సైతం అమ్మవారి దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా గట్టి చర్యలు తీసుకోవడంతో పెద్దింటి అమ్మ తల్లిని భక్తులు దర్శించుకుని వెళ్తున్నారు. రాత్రి సింహాచల సీతారామయ్య. శ్రీ శ్యామలంబ కళానికేతన్ పెరికిగూడెం వారిచే త్రీ రత్నాలు అనే కార్యక్రమం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ పెద్దింట్లమ్మ ఆలయ కమిటీ సభ్యులతోపాటు ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాసరావు దగ్గరుండి అమ్మవారి ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

◆ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మార్చి 04 : నవభూమి** అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం సాయంత్రం పింఛన్లపై ఎస్ఓపి, తాగునీటి సరఫరాకు సంబంధించి వేసవి కార్యాచరణ ప్రణాళిక, సానుకూల ప్రజా అవగాహన, ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కులు, ఫీడర్ లెవల్ పోలరైజేషన్ స్కీమ్‌కు ప్రభుత్వ భూమి కేటాయింపు, ఎంఎస్ఎంఈ సర్వే, తదితర అంశాలపై డిఆర్ఓ, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, డీఎల్డిఓలు, ఎంపీడీఓలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పర్యటన చేయాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యలు పరిష్కారం కోసం ప్రతి మున్సిపాలిటీకి, మండలాలకు డబ్బులు ఇవ్వడం జరిగిందని, క్షేత్రస్థాయిలో అధికారులు తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నీటి సమస్యలున్న ప్రాంతాలను గుర్తించి, సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీపం- 2 పథకం కింద ఏజెన్సీలు, డెలివరీ బాయ్స్ తో జాయింట్ కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై అధికారి సమావేశం నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో డెలివరీ బాయ్స్ ప్రవర్తన బాగుండేలా చూడాలని, గ్యాస్ డెలివరీ తీసుకున్నా సబ్సిడీ డబ్బులు ఎందుకు జమ కావడం లేదో పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు పనిచేయకపోతే వాటిని పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నియోజకవర్గానికి ఒక పార్కును తయారు చేయాలని, ఒక పార్కుకు 100 ఎకరాల భూమి అవసరం అవుతుందని, ఇందుకు క్షేత్రస్థాయిలో అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ చేయడం జరుగుతోందని, వివిధ పథకాలకి సంబంధించి ఎక్కడైనా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వస్తే అక్కడికి ఫోన్ చేసి ఎందుకు అలా వచ్చిందో సంబంధిత అధికారులు ఆరా తీసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిఎస్డబ్ల్యుఎస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా వేయాలని ఆదేశించారు.

# ఐటీడీఏ కోసం సిక్కోలు ఎమ్మెల్యేల పట్టు

**ఆమదాలవలస, – నవభూమి :** జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు కోసం జిల్లా ఎమ్మెల్యేలు తమ గళం వినిపించారు. ఇక్కడి గిరిజనులు తమ పనుల కోసం పొరుగు జిల్లాలోని ఐటీడీఏకి వెళ్లాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం మినీ ఐటీడీఏని ఏర్పాటు చేయాలని వారు కోరారు.పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం జిల్లాలను అడ్డగోలుగా విభజించడం వల్ల సిక్కోలు అన్యాయం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం మినీ ఐటీడీఏ మంజూరు చేయాలని కోరారు. పాతపట్నం, మెళియాపుట్టి, పలాస, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో ఎక్కువగా గిరిజనులు ఉన్నారని, వారు పార్వతీపురం మన్యం జిల్లాలోని ఐటీడీఏకి వెళ్లాల్సి వస్తోందని అన్నారు. ఐటీడీఏలు స్థాపించి గిరిజనుల బతుకుల్లో వెలుగు నింపింది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ఇప్పుడు సీఎం చంద్రబాబునాయుడు కూడా జిల్లాకు మినీ ఐటీడీఏ మంజూరు చేయాలని కోరారు.ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలో ఉన్న శ్రీకాకుళం పాలకొండ నియోజకవర్గం మన్యం జిల్లాలోకి, రాజాం విజయనగరం జిల్లాలోకి మారడంతో ఇక్కడి గిరిజనులు ఐటీడీఏ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా 13 జిల్లాలను 26 జిల్లాలు చేసిందేతప్ప గిరిజనుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గిరిజనులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ లక్ష్యాలను వైసీపీ విస్మరించిందని ఆరోపించారు. జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటుకు మెళియాపుట్టి, మందస ప్రాంతాలను గుర్తించినట్టు తెలిసిందని, తక్షణమే సంబంధిత మంత్రి దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన కోరారు.

## పంట కాల్వల్లో వేసిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** పంట కాల్వలో వేసిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పంచాయతీశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు.పిట్టలవానిపాలెం మండలం చందోలు వద్ద మేజర్ కాల్వను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. పంట కాల్వను పూడ్చేలా చెత్తను వేస్తున్నారని పంచాయతీ అధికారులను కలెక్టర్ మందలించారు.పర్యావరణం దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.దిగువ ప్రాంతంలో పదివేల ఎకరాలకు సాగునీరు వెళ్లాల్సి ఉండగా చెత్త వేయడంతో కాల్వ పూడిపోతుందన్నారు.తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని,ప్రజలకు నష్టం వాటిల్లుతుంటే పట్టించుకోరా అంటూ నిలదీశారు.డంపింగ్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలంలో చెత్త వేయనివ్వడం లేదని,కొందరు కోర్టులో కేసు వేశారని పంచాయతీ సెక్రెటరీ,ఉప తహసిల్దార్‌లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.డంపింగ్ యార్డ్ స్థలం లేక రహదారి పక్కనే ఉన్న కాల్వలో వేయాల్సి వచ్చిందని కలెక్టర్‌కి తెలిపారు.సమీపంలోని స్మశాన స్థలం,మిగిలిన కాళీ స్థలాలపై కలెక్టర్ ఆరా తీశారు.యుద్ధ ప్రాతిపదికన చెత్త తొలగించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.తక్షణమే భూమి సర్వే చేసి 50 సెంట్లు భూమిని ఎస్‌డబ్ల్యూపిసికి కేటాయించాలన్నారు.పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం లేదని,పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరబడిరదన్నారు.నూతనంగా కేటాయించే స్థలంలో చెత్త సంపద కేంద్ర ఏర్పాటు చేయాలన్నారు.ఇకనుంచి చెత్త బయట కనపడరాదని హెచ్చరించారు. పంట కాల్వలను ఆక్రమిస్తూ చెత్త వేయడంపై జలవనరుల కాల్వల అధికారులను ప్రశ్నించారు.పర్యావరణం దెబ్బతింటుంటే చూస్తూ ఊరుకుంటారా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలో చెత్త వేయరాదని స్పష్టం చేశారు.ప్రభుత్వం నుంచి నిధులు,పనుల మంజూరుపై అధికారికంగా ఉత్తర్వుల రాగానే కాల్వలో గుర్రపు డెక్క వెంటనే తొలగించాలన్నారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జల వనరుల కాల్వల పర్యవేక్షణ ఈఇ మురళి కృష్ణ,ఆర్డీవో పి.గ్లోరియా,ఆర్అండ్‌బి డిఈ అరుణ కుమారి తదితరులు ఉన్నారు.


## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



**బాపట్ల – నవభూమి :** మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు,కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు.సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం,ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం,మహిళలకు సురక్షితంగా పనిచేసే ప్రదేశం,వేధింపులపై మౌనాన్ని వీడడం,బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం, సవాళ్లు వాటి పరిష్కారాలు,మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర అనే అంశాలపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయనున్నారు.మహిళలు సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించడం,మహిళల హక్కులు,సమానత్వం,భద్రత,రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం,అలాగే మహిళల శక్తిని,మానసిక స్థైర్యాన్ని,స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

## ఆలపాటికి అభినందనలు : ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల – నవభూమి :** కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అభినందనలు తెలిపారు.బాపట్ల నియోజకవర్గం నుండి ఎన్డీఏ అభ్యర్థికి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు చెప్పారు.ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు.రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాధ్యం కానిది ఏదీ లేదన్నారు.ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలకు,మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఐదు రోజుల్లో కేఎస్ఎస్ పూర్తి చేయండి



**విజయనగరం – నవభూమి :** కుటుంబ సాధికారిత సభ్యుల ప్రక్రియను(కేఎస్ఎస్) పార్టీ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చిందని, అయితే దీనిని ఐదు రోజుల్లోనే పూర్తి చేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు అశోక్ గజపతిరాజు కోరారు. వైసీపీ ఐదేళ్ల పాలన విధ్వంసం, అరాచకంతో సాగిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని చెప్పారు. సోమవారం విజయనగరం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు టీడీపీ నాయకులు, కార్యకర్తలను వేధించిందని ఆరోపించారు. తనతో సహా పార్టీ నాయకులు, కార్యకర్తలకు వైసీపీ హయాంలో కష్టాలు, కన్నీళ్లు ఎదురయ్యాయని తెలిపారు. రామతీర్థంలో జరిగిన సంఘటన విధ్వంశానికి ఉదాహరణ అని పేర్కొన్నారు. దీనిపై ప్రశ్నించిన ఎంతో మంది టీడీపీతోపాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలను వైసీపీ విడిచిపెట్టలేదని ఆరోపించారు. వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అరాచకం రాజ్యమేలిందని తెలిపారు. అప్పట్లో ఎన్ని కల్లో పోటీ చేయకుండా అడ్డుకు న్నారన్నారు.

## తెగ తవ్వేస్తున్నారు..



**కొత్తపేట, – నవభూమి :** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని కొందరు అక్రమార్కులు తమ ఆధీనంలోకి తెచ్చుకుని ఇసుక తవ్వకాలు చేస్తూ లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారు. ఆయా రీచ్‌ల్లో దళారీలుగా వ్యవహరిస్తూ తమకు ఇష్టం వచ్చిన రేట్లను వసూ లు చేస్తూ పేద, మధ్యతరగతి గృహనిర్మాణదారులను దోచుకుంటున్నారు. ముఖ్యంగా కపిలేశ్వరపురం మండలం కేదార్లంక ఇసుక రీచ్‌లో ఈ అక్రమ తవ్వకాలు య?థేచ్ఛగా సాగుతున్న సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శ లు వినిపిస్తున్నాయి. ఇటీవల కేదార్లంక ఇసుక రీచ్‌లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని గుర్తించిన మైన్స్ అధికారులు 8 ట్రాక్టర్లను సీజ్ చేసినప్పటికీ ఆ తర్వాత రోజు నుంచే మళ్లీ అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయంటే దళారీలు సంబంధిత అధికారులను ప్రసన్నం చేసుకుని అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా కేదార్లంక ఇసుక రీచ్‌లో నదీ గర్భానికి దగ్గర్లో బాటలు వేసి యంత్రాలతో ఇసుకను తవ్వేస్తున్నారు. దానికి ఒక చోటకు చేర్చి కూలీలతో ట్రాక్టర్లతో లోడు చేయిస్తున్నా రు. ఉచిత ఇసుక మాటున ఈ అక్రమ దం దాను కొనసాగిస్తున్నారు. దళారీలు ఇష్టారాజ్యంగా డిమాండ్‌నుబట్టి ధరను నిర్ణయిస్తున్నారు. ట్రాక్టర్‌కు రూ.1000 చొప్పున వసూలు చేస్తూ ఆపై అధిక లోడుకు మరో రూ.100 వసూలు చేస్తున్నా పట్టించుకునేవారే లేరు. ఇసుక రీచ్ కేదార్లంకలో ఉన్నా రవాణా అంతా కొత్తపేట మీదుగా తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా, అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుం టామని రెవెన్యూ అధికారులు చెప్పడం కొసమెరుపు.

## ఇబ్బంది లేకుండా నిర్మాణాలకు అనుమతి




**విజయనగరం – నవభూమి :** భవన నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకునే యాజమానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అనుమతి పొందేలా చేయడమే లక్ష్యమని టౌన్ ప్లానింగు రీజనల్ డిప్యూటీ డైరెక్టరు పి.నాయుడు తెలిపారు. సోమవారం విజయనగరం నగర పాలకసంస్థ కార్యా లయంలో ఉమ్మడి జిల్లా మునిసిపల్ టౌన్ ప్లానింగు అధికారులు, కార్యద ర్శులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లకు జీఓలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతులు ప్రజలకు, భవన యాజమానులకు సులభంగా అందించేందుకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య, ఏసీపీలు ఐవీ రమణమూర్తి, ఎన్.హరిబాబు, ఏడీ శ్రావణి, ఏపీఓ ఎం.వాణి, నగరపాలక సంస్థ, మునిసిపల్ టౌన్ ప్లానింగు అధికారులు, కార్యదర్శులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## జగన ప్రతిపక్ష హెూదా కోరడం అవివేకం

**కౌతాళం – నవభూమి :** వైసీపీ అధ్యక్షుడు జగనమోహన రెడ్డికి పదవులపై ఉన్న వ్యామోహం ప్రజా శ్రేయస్సుపై లేదని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పురుషోత్తమ రెడ్డి విమర్శించారు. సోమవారం కౌతాళంలో పార్టీ మండల అధ్యక్షుడు యంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటామ న్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన మోహనరెడ్డి అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హెూ దా కోరడం సిగ్గు చేటన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని మూడు రాజ? దానులు అంటూ ముక్కలు చేశాదని, జగనను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మండలానికి త్వరలో 100 పడకల ఆసుపత్రికి మంజూరు చేయించి ప్రజలకు మెరుగైన వైద్యం అందజేస్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఆదరణ పెరుగుతోందని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. సమా వేశంలో కోసిగి మండల అధ్యక్షుడు రాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బ్యాలెట్ బాక్సింగ్

**ఏలూరు – నవభూమి :** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు టెన్షన్.. టెన్షన్‌గా సాగుతోంది. సోమవారం రాత్రి 8 గం టలకు ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలోని కౌం టింగ్ కేంద్రంలో ప్రారంభమైన ప్రక్రియ తొలి రౌండ్ ఫలితం రాత్రి పదిన్నరకు వెల్లడైంది. ఫిబ్రవరి 27న జరిగిన పోలింగ్‌లో మొత్తం 35 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రెండు లక్షల 18 వేల 902 ఓట్లు పోలయ్యాయి. ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో కౌంటింగ్‌కు గాను 28 టేబుల్స్ వినియోగించి 17 రౌండ్లలో పూర్తిచేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ సోమవారం ఉదయం ఆరంభమై రాత్రి పొద్దు పోయేంత వరకు నిరవధికంగా కొనసాగు తోంది. ఓట్ల లెక్కింపునకు వీలుగా ఉదయం ఎనిమిది గంటల నుంచే సిబ్బంది అప్రమత్తమ య్యారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా తొలుత స్ట్రాంగ్ రూముల నుంచి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రానికి చేర్చా రు. సాధ్యమైనంత మేర కౌంటింగ్ ప్రక్రియలో జాప్యం నివారించేందుకు ప్రయత్నిస్తున్నా పొద్దు పోయేంత వరకు బ్యాలెట్ పత్రాలు బండిల్స్‌గా కట్టేందుకు ఎక్కువ సమయం తీసుకుంది. 17 రౌండ్ల వారీగా బ్యాలెట్ బాక్సుల్లోని పత్రాలను బయటకు తీసి తొలుత కట్టలుగా కట్టారు. ఈ ప్రక్రియ నిరవధికంగా కొనసాగేందుకు వీలుగా 28 టేబుళ్లలో 17 రౌండ్ల మేర కొనసాగించేం దుకు ఏర్పాట్లుచేసి మూడు షిఫ్టుల్లో 700 మంది సిబ్బంది, అధికారులను రంగంలోకి దించారు. లెక్కింపు.. ఈజీ కాదు.. సాధారణంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ నియో జకవర్గాల్లో ఓట్ల లెక్కింపు అంత సులువుగా సాగదు. ఈసారి అదే పరిస్థితి ఆవిష్కృతమైంది. ఉదయం నుంచే సిబ్బందిని కౌంటింగ్ కేంద్రాల్లో మోహరించి వారికి బ్యాలెట్ బాక్సులు తెరవడం, వాటిలో ఉన్న బ్యాలెట్ పత్రాలను బండిల్స్‌గా కట్టడం వంటి ప్రక్రియను అప్పగించారు. తొలి మూడు గంటల్లో పోస్టల్ బ్యాలెట్లను పరిశీలిం చారు. మొత్తం పోస్టల్ బ్యాలెట్‌లు 242 కాగా వీటిలో 201 బ్యాలెట్ పత్రాలు చెల్లుబాటు కాగా మరో 41 చెల్లకుండా పోయాయి. ఉదయం 11 గంటల నాటికే పోస్టల్ బ్యాలెట్‌ల తతంగాన్ని ముగించారు. సమాంతరంగా రౌండ్‌ల వారీగా బ్యాలెట్ పత్రాలు బండిళ్లుగా కట్టలు కట్టే పనిని కొనసాగిస్తూ వచ్చారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి, మిగతా అధికారులు కౌంటింగ్ ప్రక్రియ ఆరంభం నుంచి క్షణక్షణం పరిశీలించడంలో నిమగ్నమయ్యారు. కౌంటింగ్ కేంద్రంలో గుర్తిం పుకార్డులున్న వారినే అనుమతించారు. మీడి యాను నిర్దేశించిన ప్రాంతంలోనే ఉంచారు. మధ్యాహ్నం నుంచి కొందరిని అనుమతించారు. బండిల్స్‌గా కట్టేందుకే ఒకరోజు.. సాధారణ ఎన్నికలకు భిన్నంగా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలను విని యోగించారు. ఈకారణంగా బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రంలోకి రప్పించడం, వాటి నుంచి బ్యాలెట్ పత్రాలను వెలికి తీసి బండిళ్లుగా కట్ట డానికి చాలా సమయం తీసుకుంది. రౌండ్‌ల వారీగా పదివేలకు తగ్గకుండా ఈ బండిళ్లను ఏర్పాటు చేస్తూ వచ్చారు. సోమవారం మధ్యా హ్నం 12 గంటల్లోపు సుమారు పది వేల ఓట్లతో మొదటి రౌండ్ బండిళ్లుగా కట్టగలిగారు. అప్పటి నుంచి 11వ రౌండ్ వచ్చే సరికి బ్యాలెట్ పత్రాలను కట్టలుగా కట్టేందుకు ఏడు గంటల సమయం తీసుకుంది. వాస్తవానికి కౌంటింగ్ కేం ద్రంలో రౌండ్‌ల సంఖ్య, టేబుల్స్ సంఖ్య కాస్త పెంచి ఉంటే ఇంత సుదీర్ఘ సమయం పట్టేది కాదు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు లోబడి అతి తక్కువ టేబుళ్లను వేసి కౌంటింగ్‌కు దిగా రు. ఒకవైపు బ్యాలెట్ పత్రాలను బండిళ్లుగా చేసేందుకు సమయం పడుతుండడంతో అభ్యర్థులతోపాటు ఎన్నికల ఫలితాలపై ఎదురు చూస్తున్న వారంతా ఉత్కంఠకు గురయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో తొలి ప్రక్రియ మాత్రమే రాత్రి వరకు కొనసాగుతూ వచ్చింది. రాత్రి ఎనిమిది గంటల సమయానికి బండిళ్లుగా కట్టడం పూర్తయ్యింది. ఈ మొత్తం ప్రక్రియకు మొత్తం 12 గంటల సమయం పట్టింది. రాత్రి 8 గంటల ప్రాంతంలో తొలి రౌండ్ ఓట్ల లెక్కింపు ఆరంభించారు. ప్రచారంలో నువ్వానేనా అన్న ట్టుగా సాగిన వ్యవహారం ఓట్ల లెక్కింపు లోను అదే ఉత్కంఠ కొనసాగుతోంది. తొలి రౌండ్ పేరాబత్తులదే.. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు టెన్షన్.. టెన్షన్‌గా సాగుతుంది. ఎనిమిది రౌండ్‌లుగా ఒక్కో రౌండ్‌కి 28 వేలు చొప్పున లెక్కించేందుకు రంగంలోకి దిగారు. ఒక్కో రౌండ్‌లోను చెల్లినవి, చెల్లని ఓట్లు విడివిడిగా విభజిస్తారు. సోమవారం రాత్రి 8 గంటలకు ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలోని కౌంటింగ్ కేంద్రంలో ప్రారంభమైన ఈ ప్రక్రియ తొలి రౌండ్ ఫలితం రాత్రి పదిన్నరకు వెల్లడైంది. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి 16,520 ఓట్లు, సమీప పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల రాఘవులుకు 5,815 వేల ఓట్లు, ఇతరులకు 3249 లభించాయి. 2416 చెల్లని ఓట్లు ఉన్నాయి. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి మంగళవారం రాత్రి పొద్దుపోవచ్చని అంచనా వేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ కేంద్రమైన సర్ సీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఎస్పీ కేపీ ఎస్ కిశోర్ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసి స్వయంగా పరిశీలించారు. సోమవారం వేకువ జామునే కౌంటింగ్ విధులకు నియమిం చ బడిన ఉద్యోగులు, ఏజెంట్లను పోలీస్ సిబ్బం ది మెటల్ డిటెక్టర్లతో, బ్రీత్ ఎనలైజర్లతో తని ఖీలు చేశారు. సెల్‌ఫోన్‌లు బయట కౌం టర్ లోనే ఉంచేలా చర్యలు తీసుకున్నారు. బందో బస్తులో ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు, నూజివీడు డీఎస్పీ ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, డీఎస్పీ యుగంధర్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## వేసవిలో తాగునీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ మహేష్‌కుమార్



**అమలాపురం – నవభూమి :** జిల్లాలో ప్రస్తుత వేసవి సీజన్‌లో తాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా లైన్ డిపార్టుమెంట్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. సీపీడబ్ల్యుఎస్ స్కీముల పనితీరు, గోదావరి తీరంలో పరీవాహక నీటి ద్వారా తాగునీటి ఏర్పాట్లు, బోరుబావుల మరమ్మతులు, వేసవి స్టోరేజ్ ట్యాంకులు నింపడం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అనుమతులు పొందుతూ పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించాలన్నారు. నీటి ఎద్దడి ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా ఓఎన్జీసీ సీఎస్సార్ ఆర్థిక సహాయంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. వేసవి స్టోరేజ్ చెరువుల ద్వారా నీటి చౌర్యానికి పాల్పడుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 26 సామాజిక రక్షిత తాగునీటి పథకాలు, 17 పరీవాహక నీటి సరఫరా పథకాలు, మూడు బోర్ వెల్స్ ఉన్నాయన్నారు. అవసరమైతే వీటి సామర్థ్యాలను పెంచాల్సిన ఆవశ్యకతను ఇంజనీర్లు గుర్తించి ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కాల్వలను మూసివేసే నాటికి 43 వేసవి స్టోరేజ్ చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ఆదేశించారు. తాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా సంబంధిత ఇంజనీర్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. పక్షం రోజులకు ఒకసారి విధిగా ఓవర్‌హెడ్ ట్యాంకులను క్లీనింగ్ చేయడం, నీటి శుద్ధి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ కెమికల్ పారామీటర్లు, బయోలాజికల్ పారామీటర్లను లాబ్‌ల సహకారంతో నీటి నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎక్కడా లీకేజీలు లేకుండా పైపులైను వ్యవస్థను పటిష్టంగా నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలని, వృథా చేయరాదనిసూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు కేవీఆర్ఆర్ రాజు, పీవీ రంగారావు, రవివర్మ, ఆర్‌డబ్ల్యు ఎస్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహించండి: ఎస్పీ



**విజయనగరం – నవభూమి :** ప్రజలు, పోలీసుశాఖపై పెట్టు కున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నీతి, నీజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తిచేసుకుని జిల్లాకు కేటాయించిన ప్రొబెషనరీ ఎస్ఐలు బి.సాయిరామ్ పడాల్, పి.నాని, కె.సాయిరామ్, కె.దుర్గాప్రసాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మం చి నడవడికతో పోలీసుశాఖ ప్రతిష్టను మరింత పెంచాలన్నారు. డి అడిక్షన్ సెంటర్ పరిశీలన మద్యం, గంజాయికి అలవాటు పడిన యువతను వాటినుంచి దూరం చేసి వారిని సన్మార్గంలో నడిపేందుకు పోలీసుశాఖ కృతనిశ్చయంతో పనిచేస్తోందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సోమవారం విజయనగరంలోని బాబామెట్టలో ఎన్‌జీఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిఅడిక్షన్‌సెంటర్ పరిశీలించారు. ఈ సం దర్భంగా డిఅడిక్షన్‌సెంటర్లో చేర్చిన మద్యం,డ్రగ్స్, గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎటువంటి చికిత్స అందిస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నా రు. ఆసుపత్రి ఔట్‌పోస్టును సందర్శించి సిబ్బంది పని తీరు ను పరిశీలిం చారు. ఆయన వెంట డీఎస్పీ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరిడెం టెంట్లు శివ శ్రీధర్, రమణి, పీవోకాళీప్రసాద్, సైక్రియాటిస్టు హేమంత్ మాధవ్, జి.బిందు, సీఐలు లీలారావు, ఆర్‌వీఆర్‌కే చౌదరి, సూరినాయుడు ఉన్నారు.

## అన్ని వసతుల కల్పనకు చర్యలు

**గజపతినగరం, – నవభూమి :** విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకో వాలని జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామారావు కోరారు. సోమవారం మండలంలోని మరుపల్లిలో కేజీబీవీ, ఏపీ మోడల్ పాఠశాలను తని ఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కోట్ల రూపా యలు ఖర్చు చేస్తోందని తెలిపారు. జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులకు ఓ ప్రైవేటు విద్యాసంస్థ సమకూర్చి న ప్రాంక్‌లు, పెన్నులు అందజేశారు. అనంతరం మండలవనరుల కేంద్రంలో సీఆర్ఎంటీ, భవిత ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి సమగ్రశిక్ష ఆధ్వ ర్యంలో అమలు జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎస్.విమలమ్మ, చక్రధర్ పాల్గొన్నారు.




## దళితులు ఐక్యంగా
# హక్కులు సాధించుకోవాలి

- జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా దుడ్డు జోసఫ్,పులిపాటి వీరయ్య
- డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు
- డిహెచ్‌పిఎస్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నిక



**బాపట్ల – నవభూమి :** దళితులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని ఎస్ డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో డిహెచ్‌పిఎస్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ దళిత అధికారులను రాష్ట్ర ప్రభుత్వం సునాయాసంగా సస్పెండ్ చేయడం వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సర్వసాధారణ మైపోయిందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన ఆలోచనలు ఆశయాలకు భిన్నంగా జరుగుచున్నాయ్యన్నారు. 1950 సంవత్సరం నుండి అమల్కైన రాజ్యాంగంలోని రిజర్వేషన్లను 1970 వరకు అమలు కాలేదు ఎస్సీలలోని పేదలు 90 శాతం మంది అతి పేదలు గానే ఉన్నార న్నారు. రిజర్వేషన్లు ఎస్సీ కులాలకు 15 శాతం కేటాయించిన అమలులో మాత్రం 8 శాతానికి మించి అమలు అవటం లేదు, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన దళిత గిరిజనులకు న్యాయం జరగడం లేదన్నారు. ఎస్సీ సప్లైను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాలలో జిల్లా కమిటీలు ఏర్పడి తగు విధంగా కార్యక్రమాలు జరుగుచున్న గతంలో ఎస్సీ సప్లైను అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఉద్యమాలు చేసి పల్లెల్లో రోడ్లు, త్రాగునీరు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించుకోగలిగామన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను అగ్రకులాల వారు ప్రభుత్వ పెద్దలు నీరుగారుస్తున్నరన్నారు. దళితులకు అన్యాయం జరిగితే పోలీసులు కేసులు కూడా కట్టటం లేదు, సరియిన న్యాయం జరగడం లేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ దళితులు సంఘటితంగా లేకుండా వాళ్లలో వాళ్లు అనేక సంఘాలు పెట్టుకుని విడివిడిగా ఉంటూ ఐకమత్యం లేకుండా ఉంటున్నారన్నారు. అందువల్లనే అగ్రవర్ణాలు ఎస్సీలను కలవనీయకుండా విడదీస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు జడ్జిలు కూడా దళిత వర్గాలకు న్యాయం జరిగించే పరిస్థితులు లేకుండా ఉంటున్నాయి అన్నారు. దళితులకు ఉన్న చట్టాలను నీరుగార్చే పనిలో ఉంటున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం భారతదేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ,ఎస్టీలుపై అనేక దాడులు జరుగుతున్నాయి అన్నారు. దళిత వర్గాలపై జరిగే ప్రతి దాడి పెత్తందార్లు పెట్టుబడిదారుల ఆధ్వర్యంలో జరుగుతున్నయన్నారు. ఎస్సీలకు లోన్లు ఇచ్చే పథకాలను అమలు చేయకుండా అగ్రవర్ణా కులాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఎస్సీ కులాలను దూరం చేస్తున్న ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. – 9 మందితో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. అధ్యక్షులుగా దుడ్డు జోసెఫ్, ఉప అధ్యక్షులుగా మల్లెల ఏసోబు, ప్రధాన కార్యదర్శిగా పులిపాటి వీరయ్య, సహాయ కార్యదర్శిగా గుమ్మడి ప్రేమ్ కుమార్, కోశాధికారిగా కంచర్ల ఏసురత్నం, కార్యవర్గ కార్యవర్గ సభ్యులుగా పులిపాటి గౌరీ శంకర్, మిగిలిన వారిని ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. ఈ కార్యక్రమలో ఎఐటీయుసీ జిల్లా కార్యదర్శి బత్తుల సామ్యేల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్, డిహెచ్‌పిఎస్ నాయకులు చిరమల ప్రకాష్‌బాబు, తేళ్ళ శ్రీనివాసరావు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

